## బీసీ వర్గాల సీనియర్ నాయకుడు వి.హెచ్. హనుమంతరావుకు రాజ్యసభ అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ నాయకుల విజ్ఞప్తి



**హైదరాబాద్,4 మార్చి (నగర నిజం ప్రతినిధి):** నవాబుపేట్ మండల కాంగ్రెస్ నాయకులు యాదగిరి, వెంకట్, శివప్రసాద్, రామకృష్ణల నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి. హెచ్. హనుమంతరావుకు రాజ్యసభ సీటు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హనుమంతరావు కాంగ్రెస్ పార్టీ పట్ల చూపుతున్న నిబద్ధత, విశ్వాసం, మరియు కృషి నేటి యువతకు ఆదర్శమని అభిప్రాయపడ్డారు.
వీహెచ్ గారు కాంగ్రెస్ పార్టీ పట్ల నలభై ఏళ్లకు పైగా నిస్వార్థంగా సేవలందించిన నాయకుడు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ వంటి జాతీయ నాయకులతో అత్యంత సన్నిహితంగా పనిచేసి, తెలంగాణా సహా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన వ్యక్తి అని వారు గుర్తుచేశారు. ఆయన పార్టీకి కష్టకాలంలోనూ తోడుగా నిలిచిన, ఎప్పటికప్పుడు కార్యకర్తల పక్షాన మాట్లాడే నాయకుడు అని పేర్కొన్నారు.అలాగే, వి.హెచ్. హనుమంతరావు ఎప్పుడూ బీసీ వర్గాల హక్కుల కోసం స్వరం ఎత్తిన నిజమైన ప్రజా ప్రతినిధి అని వారు అన్నారు. బీసీ వర్గాల అభివృద్ధి, రాజకీయ ప్రాధాన్యం కోసం ఆయన చేసిన పోరాటం కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోతుందని వ్యాఖ్యానించారు.పార్టీ తిరిగి అధికారంలోకి రావడంలో వి.హెచ్. హనుమంతరావు కృషి ఎంతోమందికి స్ఫూర్తి అని వారు గుర్తు చేశారు. ఆయన పార్టీ పట్ల చూపిన త్యాగం, విశ్వాసం, నాయకత్వ నైపుణ్యం దృష్ట్యా రాజ్యసభ సీటు ఇవ్వడం ద్వారా ఆయనకు గౌరవం ఇవ్వాలని, పార్టీ కార్యకర్తల మనోభావాలను గౌరవించాలని కాంగ్రెస్ అధిష్ఠానం కోరుతూ మండల నాయకులు విజ్ఞప్తి చేశారు.వీహెచ్. హనుమంతరావు వంటి నేతలు పార్టీకి దిక్సూచిలాంటివారని, ఆయన అనుభవం, నిబద్ధత, సీనియారిటీకి తగిన గౌరవం ఇవ్వడం కాంగ్రెస్‌కు మరింత బలం చేకూరుస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు.

## అన్నప్రాసన్న వేడుకకు హాజరైన గ్రామ సర్పంచ్ బోయిన వేణు



**ఖమ్మం :(నగర నిజం బ్యూరో) మార్చి 04** నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామం అంగన్వాడి కేంద్రంలో ఐ సీ డి ఎస్ వారి ఆధ్వర్యంలో బోయిన గోపి-మాధవి దంపతుల కుమార్తె అన్నప్రాసన్న వేడుకకు గ్రామ సర్పంచ్ బోయిన వేణు హాజరై చిన్నారి పవన్ శ్రీ ను ఆశీర్వదించారు..అదే విధంగా అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజన ఆహార నాణ్యతను పరిశీలించి పిల్లలకు పెడుతున్న ఆహారంలో ఎలాంటి లోటుబాట్లు లేకుండా చూసి మంచి ఆహారాన్ని అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సూరేపల్లి ప్రేమ్ కుమార్,అంగన్వాడి టీచర్లు సూరేపల్లి సుజాత, ఎన్నబోయిన విజయ,శ్రీలత సామ్రాజ్యం గ్రామస్తులు పాల్గొన్నారు..

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నూతన కమిటీ ఎన్నిక ముఖ్యఅతిథిగా రాష్ట్ర చైర్మన్ డావచీమ శ్రీనివాస్

- ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా పాలకుర్తి కృష్ణ నియామకం



**ఖమ్మం: (నగర నిజం బ్యూరో )జనవరి 4:** ఖమ్మం : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సమావేశానికి ముఖ్యఅతిథిగారాష్ట్ర చైర్మన్ డావచీమ శ్రీనివాస్ హాజరై పాత కమిటీని రద్దుచేసి నూతన కమిటీని ఎన్నుకున్నారు .తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ పాలకుర్తి కృష్ణ ను మరియు వీరితోపాటు మరికొందరిని నియమిస్తూ నియమక పత్రాలను అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం పోరాటం చేసిన ఉద్యమకారులకు ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని కాలయాపన చేయకుండా వెంటనే అమలు చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మీడియా ఇన్చార్జి మందా వెంకటేశ్వర్లు , రాష్ట్ర కార్యదర్శి అశోక్ సింగ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ ఎస్ రెడ్డి , పాలేరు నియోజకవర్గం ఇన్చార్జిగా ఎదురుగట్ల చిట్టిమల్లు మరియు జిల్లా నాయకులు వెంకటేశ్వరరావు , రామకృష్ణ , అవిబియా ధనలక్ష్మి , కృష్ణ బాబు తదితరులు పాల్గొన్నారు .

## తూప్రాన్‌లో ఘనంగా హోలీ వేడుకలు





**మెదక్ బ్యూరో : నగర నిజం తూప్రాన్, మెదక్ జిల్లా:**తూప్రాన్ మున్సిపల్ పరిధి లో హోలీ పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. యువతీ యువకులు రంగులు చల్లి ఆనందోత్సాహాలతో హోలీ వేడుకల్లో పాల్గొన్నారు.మున్సిపాలిటీలోని 16వ వార్డులో కేశవ నగర్, గోల్డెన్ పార్క్ కాలనీలలో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు వైభవంగా నిర్వహించారు. కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని పరస్పరం రంగులు చల్లి పండుగను ఆనందంగా జరుపుకున్నారు.అలాగే రావెల్లి ప్రాంతంలోని 9వ వార్డులో బీజేపీ కంటెస్టెడ్ కౌన్సిలర్ అభ్యర్థి ఆంజనేయులు ముదిరాజ్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొని స్థానికులతో కలిసి హోలీ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా యువత ఒకరికి ఒకరు రంగులు చల్లి శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ పండుగను సంతోషంగా జరుపుకున్నారు.

# పుట్టగొడుగు లాగా పెరుగుతున్న వాటర్ ప్లాంట్లు. పట్టించుకోని అధికారులు.లక్షల్లో ఆదాయం





**ఖమ్మం:(నగర నిజం ప్రతినిధి)మార్చి 04** పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి : మండలం ఈ కాలంలో నీళ్లు అంటేనే పెద్ద వ్యాపారం అయిపోయింది. ఎక్కువమంది ప్రజలు మినరల్ వాటర్ కు ఆకర్షితులు అవ్వడంతో మినరల్ వాటర్ కు భారీగా డిమాండ్ పెరిగింది. మినరల్ వాటర్ తాగే మనిషుల సంఖ్య అదికంగా ఉండడంతో ప్రతి వీధిలో పుట్టగొడుగుల వాటర్ ప్లాంట్లు పుట్టుకొస్తున్నాయి. ఇక పలు ప్రాంతాల్లో మాత్రం బోరు, నల్లా నీటి శుద్ధి చేసి మినరల్ వాటర్ గా అమ్ముతూ మినరల్ వాటర్ ప్లాంట్ వ్యాపారస్తులు సొమ్ము చేసుకుంటున్నారు. ఈ రోజులలో మినరల్ వాటర్ తాగని మనిషి లేనన్నది లేదు.పోటా పోటీనా ప్రతి వీధికి మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తూ వ్యాపారస్తులు సొమ్ముచేసుకుంటున్నారు. మినరల్ వాటర్ ప్లాంట్ల పర్మిషన్ల పై కూడా అధికారులు కన్నెత్తి చూడరు. మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే స్థానిక అధికారుల పర్మిషన్ తప్పనిసరి. కాగా అధికారుల నిర్లక్ష్యం వల్ల వ్యాపారస్తులు ఇష్టానుసారంగా మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు.

### ఒక వ్యాపారి మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలంటే..

తప్పునిససరిగా ఐఎస్ఐ(ఐ ఎస్ ఐ) మార్క్ సర్టిఫికేట్ తీసుకోవాలి. ప్రతి ఒక్క వాటర్ ప్లాంట్ కు ఒక ల్యాబ్ ఉండాలి. నేలకొండపల్లిలో ఉన్న ఒక్క వాటర్ ప్లాంట్ కి కూడా ల్యాబ్ లు లేవు ఆ వాటర్ ప్లాంట్ నడిపించే వ్యాపారి మినరల్ వాటర్ ప్లాంట్ పై అవగాహన కలిగి ఉన్న వ్యక్తులు తప్పని సరిగా ఉండాలి. నీటిలో మినరల్స్ ఎంత శాతం ఉన్నాయో ఫార్మాసిస్ నిర్ధారణ చేయాల్సి ఉంటుంది. ఫిల్టర్ చేసిన నీటిని బయటికి అమ్మాలంటే అందులో సరైన మొతాదు లా లవణాలు, ఖనిజాలు ఉండేలా చూసుకోవాలి. ముఖ్యంగా ప్లాట్ లో పని చేసే ఉద్యోగినికి, వ్యాపారస్తుడి కి ఎలాంటి రోగాలు లేకుండా ఉండేలా చూస్తూ, ఏడాదికి రెండు సార్లు వైద్య పరీక్షలు( మెడికల్ టెస్ట్) చేయించాలి.

### అడుగంటి పోతున్న భూగర్భ జలాలు.

నీటి వ్యాపారం అధికంగా మారిపోవడం తో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి ( గ్రౌండ్ వాటర్ ప్లాంట్ లేని ఊరు లేదు. ఆ వాటర్ ప్లాంట్ నడిపేందుకు బోర్ల నుండి నీటిని బాగా వాడుకోవాల్సి వస్తుంది. మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం వల్ల,100 శాతం నీరు ఉంటే అందులో 50శాతం నీరు ఫిల్టర్ అయి మినరల్ వాటర్‌గా,తయారవుతుందిమిగతా 50 శాతం నీరు కెమికల్,తో కూడుకొని వృదా గా వదిలేస్తారు. ఉదాహరణ కు బోరు నుండి ఒక లీటర్ వాటర్‌ను తీస్తే అందులో ఫిల్టర్ చేసిన వాటర్ 500 గ్రాములు కాగా మిగతా 500 గ్రాముల వాటర్ వృదాగా బయటికి పంపించివేస్తారు. భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోర్ల నుండి నీరు రాక చెరువులు కుంటల నుండి నీటిని ట్యాంకర్ల ద్వారా తీసుకువచ్చి వాటర్ ప్లాంట్‌ల కు వాడుతారు.

### మినరల్ వాటర్ తాగితే ఈ సమస్యల భారిన పడాల్సిందే

ఇప్పుడు ప్రతి ఒక్కరూ మినరల్ వాటర్ నే ఎక్కువ గా తాగుతుంటారు. ప్రజలు ప్రయాణించేప్పుడు, ఇంటి అవసరాలకు, ఎలాంటి కార్యాలు చేసినా మినరల్ వాటర్ వాడుతున్నారు. మినరల్ వాటర్ లో పోటాషియం, మెగ్నేషియం, కాల్షియం వంటి అవసరమైన ఖనిజాలు ఉంటాయి. మంచి రుచికరంగా నీరు ఉండాలని వీటిని మొతాదు ను మించి వాడుతారు. మొతాదును మించి కెమికల్స్‌ను వాడడం వల్ల నీరు రుచికరంగా ఉంటాయి కాని మనిషి ఆరోగ్యం మాత్రం నాశనం కావడం ఖాయం. ఈ నీటిని తాగిన మనిషి శరీరంలో అనేక సమస్యలు వస్తుంటాయి. వీటి వల్ల మనిషి కండరాల తిమ్మిరి, అలసట, ఇతర ఆరోగ్య సమస్యలు వస్తాయి. తాగే నీటి లో ఉప్పు, కాల్షియం, సోడియం, బోరాన్ వంటి మూలకాలు ఉండాలి. అయితే ఈ అన్‌బ్రాండెడ్ కార్బా నీటిలో అలాంటివి ఉండవు. ఈ తరహా నీటి ని తాగడం వల్ల నీటి ద్వారా వచ్చే వ్యాధులు, బి12 లోపం, కిడ్నీ ఎఫెక్ట్, లివర్ సైడ్ ఎఫెక్ట్, క్యాన్సర్ తదితర వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది.

# రావిరాల సర్దార్ నగర్ రోడ్డు పనులు పూర్తి చేయండి





- చెక్ డ్యాం పనులు సైతం త్వరితగతిన పూర్తి చేయాలి
- తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కంటేకర్ మధుమోహన్

**మహేశ్వరం మార్చి 04 (నగరనిజం)** : రావిరాల నుండి సర్దార్ నగర్ వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డును పూర్తి చేయాలని తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కంటేకర్ మధుమోహన్ డిమాండ్ చేశారు. బుధవారం జిహెచ్ఎంసి శంషాబాద్ జోన్ సంబంధిత అధికారులైన ఎస్ ఈ కిష్టప్ప డి ఈ పద్మ రెడ్డి తదితరులతో కలిసి రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువగా రోడ్డు మునిగిపోవడం వల్ల రాకపోకలకు ఇబ్బంది అవుతుందన్నారు. రాగల నుండి సర్దార్ నగర్ వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డుకు సంబంధించి గత స్పెషల్ ఆఫీసర్ ద్వారా నిధులు మూడు కోట్ల 50 లక్షల రూపాయలతో ఏడు మీటర్ల రోడ్డు వేటకు ప్రతిపాదనలు పంపించామన్నారు.అడ్మినిస్ట్రేషన్ పనులు సాంక్షన్ అయిన తర్వాత సంబంధిత కాంట్రాక్టర్లకు సైతం పనులు అప్పగించారు. అయినా పనులు నత్త నడకన సాగుతున్నాయన్నారు. ఇంజనీరింగ్ అధికారులతో సలహాలు తీసుకొని రోడ్డుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోడ్డు పనులు పూర్తి చేయాలన్నారు. రావిరాల చెరువు కట్ట దగ్గర నిలిచిపోయిన అలుగు చెక్ డ్యాం పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు.

## గ్రంథాలయ ఏర్పాటుకు 40,000 ఆర్థిక సహాయం అందించి దాతృత్వం చాటిన గ్రామ నివాసులు



**ఖమ్మం :(నగర నిజం బ్యూరో)ఫిబ్రవరి 04** ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలో మాజీ రూరల్ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బండి జగదీష్,సర్పంచ్ బండి సతీష్ ,ఉప సర్పంచ్ షేక్ దావూద్ ఆధ్వర్యంలో ఆరెంపుల గ్రామ నివాసులైన మీసాల నాగేశ్వర్ రావు (రాష్ట్ర చిత్ర కారుల సంఘం గౌరవ అధ్యక్షుడు), మేడ సతీష్ (పోలీస్ డిపార్ట్మెంట్) కలిసి గ్రామంలో యువత మంచి మార్గంలో నడుచుకొని,చెడు వ్యసనాలకు లోను కాకుండా కాంపిటేటివ్ పరీక్షలు అలాగే మెయిన్స్,నీట్, గ్రూప్స్ నందు మెరిట్ సాధించేందుకు అవసరమయ్యే అన్ని పుస్తక సముదాయాల్ని గ్రంథాలయంలో ఉంచి వారికి తోడ్పాటు అందిస్తామని అందుకుగాను వారు ఇద్దరి భాగస్వామ్యంలో చెరో 20,000/- ల చొప్పున మొత్తం 40,000 /- సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ లకు చెక్ లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..కన్న తల్లిదండ్రులకు పుట్టిన ఊరికి చేసే సేవ మరువరానిది అని కొనియాడి ముమ్ముందు గ్రంథాలయనికి ఎటువంటి సహకారాన్నైన అందిస్తామని,గ్రామ అభివృద్ధిలో ముందు వరసలో ఉంటామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కొరకు ఏర్పాటు చేయబోయే గ్రంథాలయ అభివృద్ధి కొరకు గ్రామంలో రాజకీయ వ్యాపార ఉద్యోగ అన్ని రకాల ప్రజలు తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు. విద్యార్థినీ విద్యార్థులు మరియు పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేవారు ఈ గ్రంథాలయాన్ని సక్రమంగా వినియోగించుకొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కిరణ్,గ్రామ పెద్దలు పప్పుల రమణ,పెరుమాళ్లపల్లి రమేష్ బాబు,ప్రాథమిక పాఠశాల,ప్రైమరీ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఆమంచి సత్యనారాయణ, నాగుల్ మీరా మరియు సీనియర్ జర్నలిస్ట్ పప్పుల వేణుగోపాల్,శంకర్, ఫణి కుమార్, ముత్తయ్య, రవీందర్, ధర్మేంద్ర, కన్ని తదితర గ్రామస్థులు పాల్గొన్నారు

## అందరి సహకారంతో అభివృద్ధి




**రాయికల్ మార్చి 04 (నగర నిజం)** అందరి సహకారంతో పట్టణాన్ని అభివృద్ధి చేస్తానని మున్సిపల్ చైర్మన్ కటుకం రవీందర్ అన్నారు. పీఆర్టీయు టిఎస్ రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన చైర్మన్ కటుకం రవీందర్, వైస్ చైర్మన్ సౌజన్య శ్రీధర్ రెడ్డి, ఎలిగేటి లతిక అనిల్ ను బుధవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం చైర్మన్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి లో ఉపాధ్యాయులు భాగస్వామ్యులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్, రాష్ట్ర కార్యదర్శులు గాజంగి రాజేశం, లక్కడి రాజరెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నావేని మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి దొంతి సతీష్, మండల శాఖ అధ్యక్షులు అంటాడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య, మండల అసోసియేట్ అధ్యక్షులు కడుకుంట్ల అభయ్ రాజ్, కార్యదర్శి సిలివేరి రమేష్, ఊసకోల రాము, మాచర్ల మహేష్,బెజ్జంకి హరికృష్ణ,బూరుగు శ్రీకాంత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరాంఘర్ వద్ద డ్రగ్స్ ముఠా అరెస్ట్





- 50 గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు
- ఇద్దరు విదేశీయుల అరెస్ట్
- పట్టుబడ్డ నిందితులు జర్మనీ, ఇజ్రాయిల్ వాసులుగా గుర్తింపు
- మీడియాకు వివరాలు వెల్లడించిన రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్

**రాజేంద్రనగర్, మార్చి 4 (నగరనిజం ప్రతినిధి):** హైదరాబాద్ శివారు రాజేంద్రనగర్ పరిధిలోని ఆరాంఘర్ కేంద్రంగా సాగుతున్న డ్రగ్స్ ముఠా ఆట కట్టించారు పోలీసులు. ఇద్దరు విదేశీ నిందితులను అరెస్టు చేసిన పోలీసులు.... వారి వద్ద నుండి 50 గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్ ను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు బుధవారం నాడు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్. రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ కథనం ప్రకారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి..... జర్మనీ, ఇజ్రాయిల్ (పాలస్తీనా) ప్రాంతాలకు చెందిన ఇద్దరు యువకులు గత కొంతకాలంగా హైదరాబాద్ లో తిష్ట వేసి శివారు ప్రాంతాల్లో చాప కింద నీరులా డ్రగ్స్ దందా కొనసాగిస్తున్నారు. ఈ వ్యవహారంపై పక్కా సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ పోలీసులు.... నార్కోటిక్ ఎన్ఫోర్స్మెంట్ బృందంతో కలిసి రాజేంద్రనగర్ పరిధిలోని ఆరాంఘర్ చౌరస్తా వద్ద దాడులు నిర్వహించారు. ఈ మేరకు నిందితులు డ్రగ్స్ విక్రస్తుండగా వారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ మీడియాకు వెల్లడించారు. పట్టుబడ్డ నిందితుల వద్ద నుండి 50 గ్రాముల ఎండిఎంఏ నిషేధిత డ్రగ్స్ ను స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ శ్రీనివాస్ మీడియాకు వివరించారు. పట్టుబడ్డ నిందితుల్లో ఒకరైన ఏ1 నిందితుడు హసన్ పై తెలంగాణ లోని పలు పోలీస్ స్టేషన్ల లో ఐదు కేసులు నమోదై ఉన్నట్లు డీసీపీ శ్రీనివాస్ వివరించారు. పలుమార్లు డ్రగ్స్ సరఫరా చేస్తూ పట్టుబడ్డ నిందితుడు హసన్....కు కర్ణాటకలోని బెంగళూరు లో కూడా డ్రగ్స్ మూలాలు ఉన్నట్లుగా గుర్తించినట్లు డీసీపీ తెలిపారు. వీరి వెనుక ఇంకా ఎవరెవరి హస్తం ఉందనే కోణం లో లోతుగా దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన ప్రకటించారు. డ్రగ్స్ దందాలో ఎంతటి వారు ఉన్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని డీసీపీ శ్రీనివాస్ తీవ్రంగా హెచ్చరించారు.




# హోలీ... ఆనందాల కేళీ...!!!

- తాండూర్ ఘనంగా హోలీ సంబరాలు
- హోలీ సంబురాల్లో పాల్గొన్న చిన్నారులు..!!





**నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చి 4:::** ఆనందోత్సాహాల నడుమ హోలీ సంబరాలు చిన్నారులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోళీపండుగ ఘనంగా జరుపుకున్నారు. తాండూర్ పట్టణంలోని 28 వ వార్డులోని విజ్ఞానపూరి కాలనీలో హోలీ సంబురాలు జరుపుకున్నారు. చిన్నారుల కేరింతలు, బ్యాండ్ మేళ నృత్యాలు... ఒకరిపై మరొకరు ప్రేమతో రంగులు చల్లుకోవడంతో హోలీ పండుగకు ఒక ప్రత్యేక కళ వచ్చింది. మంగళవారం రాత్రి కాముని దహనం నిర్వహించారు. బుధవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు చిన్నారులు, ఒకరిపై మరొకరు రంగులు చల్లుకుంటూ, కోడిగుడ్లు కొట్టి హోలీ వేడుకలు జరుపుకుంటూ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఇంట్లో చేసిన తీపి వంటకాలను కుటుంబ సభ్యులతో కలిసి ఆరగించారు. మొత్తంగా హోలీ పండుగను ఆనందోత్సవాలతో చిన్నారులు ఘనంగా జరుపుకున్నారు.

# ‘ కురిమిద్ద చర్చిలో ఘనంగా స్త్రీల కూడిక ‘



**ఇబ్రహీంపట్నం, మార్చి 4 ( నగరనిజం ) :** యాచారం మండలం కురిమిద్ద ఎంబీ కర్మేల్ చర్చిలో బుధవారం స్త్రీల కూడిక నిర్వహించారు. ఇట్టి స్త్రీల కూడికలో పాస్టరమ్మ రెవ.జి.సబితా డేవిడ్ రాజ్ ప్రస్తుత సమాజంలో క్రైస్తవ స్త్రీ యొక్క పాత్రను క్షుణ్ణంగా బోధించారు. ప్రస్తుత సమాజంలో క్రైస్తవులు ఎలా నడుచుకోవాలో, ఎలా ఉండాలో, తదితర విషయాలను చక్కగా బోధించారు. ముఖ్యంగా స్త్రీలు యేసుక్రీస్తు యొక్క సహవాసంలో ముందుండాలని ఆకాంక్షించారు. అనంతరం స్త్రీలకు బైబిల్ క్విజ్, ఆటల,పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అంతకుముందు స్త్రీలు ప్రత్యేక పాటలు పాడి దేవున్ని ప్రత్యేకంగా ఘనపరిచారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాస్టర్ రెవ.జీ డేవిడ్ రాజ్, పాస్టర్ రెవ.కె.దినాకర్, పాస్టర్ కె.రవీందర్, పాస్టరమ్మ కె.దీవెన, జి. ఏమీమా, కళావతి, వివిధ సంఘాల స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల బిల్లుల చెల్లింపుల జాప్యం చేయొద్దు

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.



**మెదక్ బ్యూరో నగర నిజం :తేదీ 4-3-2026** ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల బిల్లు చెల్లింపుల్లో జాప్యం చేయొద్దు అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు సురక్షితమైన, శాశ్వత నివాస గృహాలు అందించడం లక్ష్యమని తెలిపారు. నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టంగా ఆదేశించారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి, వారికి ఎలాంటి సమస్యలు ఉన్నాయో తెలుసుకున్నారు. నిర్మాణ సామగ్రి సరఫరా, బిల్లుల చెల్లింపులు, సాంకేతిక సిబ్బంది పర్యవేక్షణ వంటి అంశాలపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# దేవాదాయ భూమిపై అక్రమ వెంచర్ ఆరోపణలు

- ఎమ్మెన్నార్ ఇన్ఫ్రా స్ట్రక్చర్‌పై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు ఫిర్యాదు
- మనోహరాబాద్‌లో దేవాదాయ భూమిని కాపాడాలని వార్డ్ సభ్యురాలి విజ్ఞప్తి



**మెదక్ బ్యూరో : నగర నిజం :** మనోహరాబాద్: మండల కేంద్రంలో దేవాదా య శాఖకు చెందిన భూమిని కబ్జా చేసి అక్రమంగా వెంచర్ ఏర్పాటు చేస్తున్నారని ఆరోపిస్తూ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక ప్రజాప్రతినిధి తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. మనోహరాబాద్ టౌన్ 5వ వార్డ్ సభ్యురాలు ర్యాకల నిర్మలకుమార్ గౌడ్ తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పిస్తూ వివరించారు. మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 123లో 2:24 గుంటలు, సర్వే నెంబర్ 187లో 0:13 గుంటల దేవాదాయ శాఖకు చెందిన భూమిని కబ్జా చేసి అక్రమంగా వీచీ= ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ వెంచర్ ఏర్పాటు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ అక్రమ వెంచర్‌ను తక్షణమే నిలిపివేసి, సంబంధిత సంస్థపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అలాగే దేవాదాయ శాఖకు చెందిన భూమికి బౌండరీలు ఏర్పాటు చేసి భూమిని రక్షించాలని తహసీల్దార్‌ను కోరుతూ వినతి పత్రంలో పేర్కొన్నారు. దేవాదాయ శాఖ భూములను కాపాడేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కూడా కోరుతున్నారు.

# ఏఐసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ మాజీ చైర్మన్ రాజేష్ లోటియా కు నరేందర్ ఘన స్వాగతం

- భట్టి విక్రమార్క కుమారుడి వివాహ వేడుకలో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చిన రాజేష్ లోటియా



**రాజేంద్రనగర్, మార్చి 4 (నగరనిజం ప్రతినిధి):** ఏఐసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ మాజీ చైర్మన్ రాజేష్ లోటియా హైదరాబాద్ చేరుకున్నారు. బుధవారం నాడు ఢిల్లీ నుండి హైదరాబాద్ చేరుకున్న రాజేష్ లోటియా కు శంషాబాద్ విమానాశ్రయం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ జెల్లపల్లి నరేందర్, రాష్ట్ర కాంగ్రెస్ (పిసిసి) ప్రధాన కార్యదర్శి ఏ రమేష్ బాబు తదితర నేతలు ఘన స్వాగతం పలికారు. తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కుమారుడు సూర్య మల్లు వివాహం మార్చి 5వ తేదీన శంషాబాద్ విమానాశ్రయం సమీపంలోని జీఎంఆర్ ఎరేనా వేదికగా జరగనుంది. ఈ వివాహ వేడుకకు తెలుగు రాష్ట్రాల తో పాటు దేశ నలుమూలల నుండి రాజకీయ ప్రముఖులు, కేంద్ర రాష్ట్ర మంత్రులతో పాటు వ్యాపార దిగ్గజాలు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో మల్లు భట్టి విక్రమార్క కుమారుడు వివాహ వేడుకలో పాల్గొనేందుకుగాను ఏఐసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ మాజీ చైర్మన్ రాజేష్ లోటియా బుధవారం నాడు ఢిల్లీ నుండి హైదరాబాద్ చేరుకున్నా. ఆయనకు శంషాబాద్ విమానాశ్రయంలో నరేందర్, రమేష్ బాబు తదితర నేతలు ఘనంగా స్వాగతం పలికి హైదరాబాద్ కు తీసుకెళ్లారు. బుధవారం రాత్రి హైదరాబాద్ లోని ప్రైవేట్ హోటల్లో బస చేయనున్న రాజేష్ లోటియా... గురువారం నాడు జీఎంఆర్ ఎరేనా లో జరగనున్న భట్టి విక్రమార్క కుమారుడి వివాహ వేడుకకు హాజరుకానున్నారు.



# హోలీ... ఆనందాల కేళీ

- కురుమిద్దలో ఘనంగా హోలీ సంబురాలు
- హెలీ సంబురాల్లో పాల్గొన్న యువకులు, చిన్నారులు
- రంగుల మయంగా మారిన వార్డులు, కాలనీలు, గ్రామాలు
- బస్తీల్లో, చిన్నారులు, యువకుల కేరింతల మోత



**ఇబ్రహీంపట్నం, మార్చి 4 ( నగరనిజం) :** ఆనందోత్సాహాల నడుమ హోలీ సంబరాలు చిన్నారులు, యువకులు, ఘనంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోళీపండుగ ఘనంగా జరుపుకున్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో వివిధ గ్రామాల్లో, వార్డులలో, కాలనీలలో హోలీ సంబురాలు జరుపుకున్నారు. చిన్నారుల కేరింతలు.. యువకుల బ్యాండ్ మేళ నృత్యాలు... ఒకరిపై మరొకరు ప్రేమతో రంగులు చల్లుకోవడంతో హోలీ పండుగకు వివిధ గ్రామాల్లో ఒక ప్రత్యేక కళ వచ్చింది. మంగళవారం రాత్రి వివిధ గ్రామాల్లో కాముని దహనం నిర్వహించారు. బుధవారం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు వివిధ గ్రామాల్లో చిన్నారులు, యువకులు ఒకరిపై మరొకరు రంగులు చల్లుకుంటూ, కోడిగుడ్లు కొట్టి హోలీ వేడుకలు జరుపుకున్నారు. చిన్న, పెద్ద అనే తారతమ్యం లేకుండా ఒకరిపై మరొకరు రంగులు చల్లుకుంటూ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆయా గ్రామాల్లో సర్పంచ్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వార్డు సభ్యులు హోలీ వేడుకల్లో పాల్గొని ఆనందంగా హోలీ పండుగ నిర్వహించారు. అనంతరం ఇంట్లో చేసిన తీపి వంటకాలను కుటుంబ సభ్యులతో కలిసి ఆరగించారు. యాచారం మండలం కురుమిద్ద గ్రామంలో ఒక అపురూపమైన స్పందన చిన్నారులు, యువకులు సృష్టించారు. మొత్తంగా వివిధ గ్రామాల్లో హోలీ సంబురాల నడుమ ఆనందోత్సవాలతో, చిన్నారుల, యువకుల కేరింతల నడుమ రంగుల మయంగా మారాయి.. అనంతరం కురుమిద్ద గ్రామ యువకులు మాట్లాడుతూ... ప్రకృతి ప్రసాదించిన అన్ని రంగులతో ఆనందదాయకమైన జీవితాన్ని గడపాలని, ప్రజల జీవితాల్లో ఆనందోత్సవాలు, నూతన ఉత్తేజం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ సంవత్సరం కురుమిద్ద గ్రామ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. హోలీ సంబురాల్లో వివిధ గ్రామాల సర్పంచ్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, కురుమిద్ద గ్రామ యువకులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

నగరనిజం

5 గురువారం, మార్చి 2026

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు 111 కోట్లు రూపాయలు చెల్లింపులు

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.



**మెదక్ బ్యూరో: నగర నిజం : తేదీ 4-3-2026**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు జిల్లా వ్యాప్తంగా 5201 ఇందిరమ్మ ఇండ్లకు గాను 111 కోట్లు చెల్లించినట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ తెలిపారు. బుధవారం కౌడిపల్లి మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన పనులు ప్రారంభించి, నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ప్రతివారం ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల బిల్లులను చెల్లిస్తున్నట్లు వివరించారు. జిల్లావ్యాప్తంగా వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ ఎంపీడీవో హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్‌ను కలసిన టిజిఆర్ఎస్‌ఏ సంఘం అధ్యక్షులు మహేష్

- కంప్యూటర్ ఆపరేటర్ల తొలగింపుపై చర్యలు తీసుకోవాలని వినతి
- జీపీఓలకు తెలంగాణ ఇంక్రిమెంట్ అమలు చేయాలని కోరిన సంఘం



**మెదక్ బ్యూరో : నగర నిజం : 02 మార్చి 2026:** మెదక్ జిల్లా టిజిఆర్ఎస్ఏ సంఘం అధ్యక్షులు మహేష్ ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రతిమ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలసి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లాలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలో విధులు నిర్వహిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లను ప్రభుత్వం తొలగించకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంఘం తరపున వినతి పత్రం సమర్పించారు. అలాగే జీపీఓలకు సంబంధించిన తెలంగాణ ఇంక్రిమెంట్ అమలు చేయాలని, నియోజకవర్గాల్లో పనిచేస్తున్న జీపీఓలను ట్రాన్స్ఫర్ చేయాలనే అంశాలను కూడా వినతి పత్రం ద్వారా కలెక్టర్‌కు తెలియజేశారు. ఈ విషయాలపై స్పందించిన కలెక్టర్ ప్రతిమ సింగ్ సమస్యలను పరిశీలించి త్వరలోనే పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సంఘం నాయకులు తెలిపారు.

## వివేకవర్ధిని పాఠశాలలో ఘనంగా స్పోర్ట్స్ మీట్ 2025-26





**రాయికల్ మార్చి 04 (నగర నిజం)** వివేకవర్ధిని పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు ఈరోజు ప్రారంభ సందర్భంగా జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో క్రీడ పోటీలో పాల్గొన్న విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయుల గారికి టార్చ్ బేరర్ ను అందజేసి వెలిగించారు. క్రీడ ప్రారంభోత్సవ కార్యక్రమం లో వీజూ శ్రీపతి రాఘవులు గారు మాట్లాడుతూ ....వివేకవర్ధిని పాఠశాలలో చదువుతోపాటు క్రీడలు మానసిక, శారీరక మెథో వికాసానికి తోడ్పడే విధంగా కృషి చేస్తున్నారని వీజూ గారు అన్నారు. MRO నాగార్జున గారు మాట్లాడుతూ వివేకవర్ధిని పాఠశాలలో క్రీడలు వరంగల్ స్థాయి ఆటలను తలపించే విధంగా ఉన్నాయని ఎమ్మార్వో గారు తెలియజేశారు,రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ గారు మాట్లాడుతూ ఆటలతో మానసిక ఉల్లాసం దొరుకుతుందని , చదువు లో ఆటలలో ముందంజ లో ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్, కౌన్సిలర్స్ పుర్రె శ్రీధర్, మచ్చ గంగ లక్ష్మీ, ఎలిగేటి లతిక అనిల్ కుమార్, భూక్య రాకేష్ నాయక్, కల్లెడ చిన్న ధర్మపురి, పద్మశాలి సేవా సంఘం ఉపాధ్యక్షులు దాసరి గంగాధర్, అడ్వకేట్ మచ్చ శేఖర్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కైరం సత్యం గారు,ఉపాధ్యాయులు గారు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో అంబరాన్నంటిన హోలీ సంబురం





- **రంగుల్లో మునిగితేలిన ప్రజలు, రాజకీయ నాయకులు**
- **గ్రహణం నేపథ్యంలో ఒకరోజు ఆలస్యంగా**

**వేడుకలు జరుపుకున్న శంషాబాద్ ప్రజలు**

**రాజేంద్రనగర్, మార్చి 4 (నగరనిజం ప్రతినిధి):** గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలోని శంషాబాద్ సర్కిల్ లో హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. చిన్నా,పెద్దా తేడా లేకుండా అందరూ హోలీ వేడుకల్లో మునిగితేలారు. మరోవైపు రాజకీయ నాయకులు సైతం పార్టీలను పక్కనపెట్టి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. పోలీసులు సైతం హోలీ వేడుకల్లో పాల్గొని ప్రజల్లో మమేకమయ్యారు. శంషాబాద్ సర్కిల్ పరిధిలో హోలీ వేడుకలను పురస్కరించుకొని మధురానగర్, ఆర్ బి నగర్, సిద్ధాంతి, గొల్లపల్లి శంషాబాద్, రాల్లగూడ, కొత్వాల్ గూడ, తొండుపల్లి, ఊటుపల్లి,ఎయిర్పోర్ట్ కాలనీ, రాయల్ విల్లా కాలనీ తదితర ప్రాంతాల్లో సోమవారం రాత్రి కామ దహనం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో మంగళవారం నాడు హోలీ పండుగ సంబరాలు నిర్వహించాల్సి ఉండగా గ్రహణం నేపథ్యంలో వేద పండితుల సూచన మేరకు చాలామంది హోలీ వేడుకలకు దూరంగా ఉన్నారు. పండితుల సూచన మేరకు బుధవారం నాడు హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మధురానగర్, ఆర్ బి నగర్, శంషాబాద్, తొండుపల్లి, రాల్లగూడ, సిద్ధాంతి తదితర ప్రాంతాల్లో ఉదయం లేచింది మొదలు మధ్యాహ్నం వరకు అంతా రోడ్లపైకి వచ్చి రంగులు చల్లుకున్నారు. పార్టీలను పక్కనపెట్టి రాజకీయ నాయకులు సైతం ఒకరిపై ఒకరు రంగులు చందుకొని హ్యాపీ హోలీ అంటూ హోలీ సంబరాల్లో మునిగి తేలారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అంతా హోలీ వేడుకల్లో మునిగిపోయారు. దీంతో ఎక్కడ చూసినా కాలనీలో హోలీ వేడుకలు హోరెత్తాయి.

**ఆర్ బి నగర్ హోలీ వేడుకల్లో పాల్గొన్న ఆర్జీఐఏ పోలీసులు**

శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీస్ స్టేషన్ ఎస్ఐ అశోక్ వర్మ తమ పోలీసు సిబ్బందితో కలిసి ఆర్.బి నగర్ లో ప్రజలతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. ఆర్ బి నగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కామ దహనం వేడుకల్లో పాల్గొన్న ఎస్సై అశోక్ వర్మ.... ప్రజలంతా ప్రశాంతంగా హోలీ వేడుకలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన శంషాబాద్ ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు.



# కూర చిదంబరం రచించిన“సమీక్షాసౌరభాలు” - “సమీక్షాసుమమాలిక“ ఆవిష్కరణ






**హైదరాబాద్ మార్చ్ 4 (నగరనిజం న్యూస్);**రచయిత రచనలను జల్లెడ పట్టే విశిష్ఠ. విమర్శలు నేటి సాహిత్యంలో కొంత వరకే ఉన్నాయనీ, పత్రికలలో స్థలాభావం చేత పత్రికలలో విమర్శలు, కట్టె కొట్టే, తెచ్చే చందాన విహంగ వీక్షణంగా మారినాయని డా॥ కె.వి. రమణాచారి అన్నారు. తెలంగాణ భాషాసాంస్కృతిక శాఖ సౌజన్యంతో విశాఖ సంస్కృతి మాసపత్రిక, సౌమిత్రి పబ్లికేషన్స్, శ్రీ మానస ఆర్ట్ థియేటర్స్ సంస్థల ఆధ్వర్యంలో రవీంద్రభారతి సమావేశమందిరంలో ప్రముఖ రచయిత కూర చిదంబరం రచించిన “సమీక్షా సౌరభాలు“, “సమీక్షా సుమమాలిక“ గ్రంథాల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన, తెలంగాణ ప్రభఉత్వ పూర్వ సలహాదారు డావ కె.వి. రమణాచారి రెండు గ్రంథాలను ఆవిష్కరించి ప్రసంగించారు.విమర్శలు కత్తిమీద సాము వంటివనీ, రచయిత హృదయాన్ని ఆకళింపు చేసుకొని తన అభిప్రాయాన్ని తెలియజేయాల్సి ఉంటుందనీ, ఆ విషయంలో కూర చిదంబరం కృతకృత్యులయ్యారని అభినందించారు. సభకు అధ్యక్షత వహించిన నేటి నిజం పత్రిక సంపాదకులు బైస దేవదాసు మాట్లాడుతూ కూర చిదంబరం మంచి రచయితనే కాకుండా ఉత్తమ విమర్శకునిగా ప్రతిభ కలవారనీ, వారు సమీక్ష చేసిన అనేకమంది రచయితల భిన్న రచనలను సంక్షిప్త సుందరంగా, పఠనీయంగా, కొండొకచో మెత్తని చురకలతో అందించారని అన్నారు. మరో విశేషం- ఒకే రచయిత ‘సింహప్రసాద్‘ రచనలపైన ఆయన చేసిన సమీక్షలతో ఒక పుస్తకంగా తేవటం అరుదైన విషయమని అభినందించారు. “సమీక్షా సౌరభాలు“ గ్రంథాన్ని తన సాహితీ మిత్రుడు కీవశేవ తంగిరాల చక్రవర్తికి అంకితం ఇవ్వటం ఔచిత్య భరితంగానూ, వారి మైత్రికి నిదర్శనంగానూ ఉన్నావని అన్నారు. సభలో తంగిరాల పక్షాన వారి శ్రీమతి హాజరవటం ముదావహమన్నారు. అలాగే కూర చిదంబరం తన తల్లి తండ్రుల పేరిట 2025వ సంవత్సరానికి ఉత్తమ కథా రచయితగా రామాచంద్రమౌళి ‘నిర్వాణ‘ను ఎన్నుకోవడం, ప్రోత్సాహక బహుమతిగా లలితావర్మ ‘ఆణిముత్యాలు‘ని ఎంపికచేసి సత్కరించటం అభినందనీయమని, కూర శంకరయ్య, లలితమ్మలు ఇలా స్మరణీయులు కావడం గొప్ప సంస్కారమని అన్నారు.ఇంకా సభలో సాహితీవేత్తలు విహారి, సుధామ, సింహప్రసాద్, శివేల సన్యాసిరావు, రామా చంద్రమౌళి, లలితావర్మ, అనుముల బాబూరావు, గ్రంథకర్త కూర చిదంబరం ప్రసంగించారు. ఈ సందర్భంగా కూర శంకరయ్య స్మారక కథ పురస్కార గ్రహీత రామాచంద్రమౌళిని, లలితమ్మ స్మారక కథాపురస్కారాన్ని అందుకున్న లలితావర్మని గ్రంథకర్త ఘనంగా సత్కరించారు.

## శ్రీలంక తీరానికి సమీపంలో ఇరాన్ యుద్ధనౌకను ముంచేసింది మేమే

**హైదరాబాద్ మార్చ్ 4 (నగరనిజం న్యూస్);**శ్రీలంక తీరానికి సమీపంలో ఇరాన్ యుద్ధనౌకను ముంచేసింది తామేనని అమెరికా ప్రకటన చేసింది. తమ సబ్‌మెరైన్ దాడి కారణంగానే ఆ నౌక మునిగిపోయిందని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ వెల్లడించారు. తాము అంతర్జాతీయ జలాల్లోనే ఈ దాడికి పాల్పడ్డామని ఆయన స్పష్టం చేశారు. శ్రీలంక దక్షిణ తీరంలో బుధవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకోగా.. అమెరికా ప్రకటనతో ఈ ఘటనపై స్పష్టత వచ్చింది. శ్రీలంక విదేశాంగ మంత్రి విజిత హెరత్ పార్లమెంట్‌లో తెలిపిన వివరాల ప్రకారం.. మునిగిపోయిన నౌకను ఇరాన్‌కు చెందిన ‘ఐరిస్ దేనా‘ (×=×ూ ణవఋ)గా గుర్తించారు. ఇందులో దాదాపు 180 మంది సిబ్బంది ఉన్నట్లు సమాచారం. బుధవారం ఉదయం 6 నుంచి 7 గంటల ప్రాంతంలో ఈ నౌక నుంచి ప్రమాద సంకేతాలు (డిస్ట్రెస్ కాల్) అందడంతో శ్రీలంక నావికాదళం, వాయుసేన వెంటనే అప్రమత్తమయ్యాయి. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. ఇప్పటివరకు 32 మందిని రక్షించి గాలేలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలంలో కేవలం నీటిపై చమురు తెట్టు తేలుతూ కనిపిస్తోందని, నౌక పూర్తిగా మునిగిపోయినట్లు అధికారులు తెలిపారు.శ్రీలంక భూభాగ జలాలకు ఆవల ఈ ఘటన జరిగినప్పటికీ... మానవతా దృక్పథంతో రక్షణ చర్యలు చేపట్టినట్లు లంక నేవీ ప్రతినిధి కమాండర్ బుద్ధిక సంపత్ తెలిపారు. ప్రస్తుతం ప్రాణాలను కాపాడటంపైనే తమ దృష్టి ఉందని స్పష్టం చేశారు.

## చిల్కూరు భూములను వేరే సంస్థలకు కేటాయించవద్దని చిల్కూరు గ్రామ రైతుల వినతి పత్రం



**మొయినాబాద్, 04 మార్చి (నగర నిజం):** చిలుకూరు రెవెన్యూలోని సర్వేనెంబర్ 786 భూములను తాతల కాలం నుంచి సాగుచేసుకుంటున్నామని.. ఈ భూములను ప్రభుత్వం ఇతర సంస్థలకు కేటాయించవద్దని చిలకూరు రైతులు చేవెళ్ల ఆర్టీఓ పార్థసింహారెడ్డి, మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్కుమార్లకు విన్నవించారు. ఈ మేరకు బుధవారం చేవెళ్ల ఆర్డీఓ, మొయినాబాద్ తహసీల్దార్ను వేర్వేరుగా కలిసి వినతిపత్రాలు అందజేశారు. చిలుకూరు సర్వేనెంబర్ 786లో 31 ఎకరాల భూమిని 1952 నుంచి 31 మంది రైతులు ఒక్కొక్కరు ఒక్కో ఎకరం చొప్పున సాగుచేస్తున్నామని తెలిపారు. అప్పటి 31 మంది రైతు కుటుంబాలు.. ఇప్పుడు 500 కుటుంబాలకు పెరిగాయన్నారు. అన్ని కుటుంబాలు భూమిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నామని వివరించారు. 1954 నుంచి రెవెన్యూ నికారులో తాతల పేర్లు వచ్చాయన్నారు. భూములు సాగుచేసుకుంటున్న రైతులందరు బడుగు బలహీన వర్గాలకు చెందిన ఎస్సీ, బీసీలేనని.. ఈ భూమిని ఇతర సంస్థలకు ఇవ్వకుండా తమకే అప్పటించి న్యాయం చేయాలని కోరారు. అధికారులను కలిసినవారిలో మాజీ సర్పంచ్ సంగెరి మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ ఆండ్రూ, నాయకులు జయవంత్, మహేష్, రైతులు ఉన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE